

# ప్రకృతికి పిచ్చిపట్టింది పేదబ్రతుకులో చిచ్చుపెట్టింది!!

[illegible]

## జమోర్ రైషు

[illegible]



[illegible]



[illegible]





[illegible]

# రైతుకు చావుదెబ్బ!

## అతనినష్టం కోలుకోగలిగిందికాదు పూడ్చుగలిగిందీ కాదు!

తుఫాన్ ప్రళయంలో పేదవారి గుడిసె పోతే, రైతుగారి కూడేపోయింది. రైతుకు జరిగిన నష్టం ఎన్నివిధాలో, ఎంతో తలచుకుంటే గుండెనీరైపోతుంది. పేద వారు తవసర్వస్వమైన పూరిపాకకోల్పోయి

> పంట పోయింది-
> చెట్టు చేమ పోయింది-
> తోట దొడ్డీ పోయాయి-
> పశువులు పోయాయి-
> అన్నీ పోయాయి-
> రైతు మాత్రం
> మిగిలాడు!

ప్రభుత్వ సాయానికి ఎదురుచూస్తుంటే; కోటివర్గకొచ్చిన ఫలితం నేలపాలుకాగా, కంటిపీరు కడుపుకు దించుకొని, బిక్కుబిక్కుమని పెర్రిమావులు చూస్తున్నాడు రైతు. ఈనష్టం కోలుకోగలిగిందికాదు, పూడ్చుగలిగిందీకాదు, గోరుచుట్టుమీదరోకటి పోటుతిన్నాడు రైతు.

పైరు పోయింది, పంటపోయింది,తోట దొడ్డి పొయ్యాయి, చెట్టుచేమ పోయింది, పశువులు పొయ్యాయి, అన్నీపొయ్యాయి; రైతుమాత్రం మిగిలాడు! కోతకొచ్చిన రెండవకారుపైరు పెనుగాలి విదిలింపుకు చీపురైపోయింది; పాలుపోయని వెన్ను పాలిపోయింది; గింజలులేని ఆ చెత్తకోసి కుప్పలు వెత్తినేసుకోవడమా, వదదున్నకోవడమాలనేసందిగ్ధస్థితిలోవున్నారురైతు. మొలగొలుకు వడ్లకుప్పలు పొలంలో మూడునాలుగడుగులనీటిలో తేలియాడాయి; ఆనష్టం అంచనాకు అందేదికాదు. తమల పాకుతోటల్లో ఒక్కతీగమిగలలేదు. అరటి తోటల్లో ఒక్కచెట్టు నిలవలేదు! మెట్ట తాలూకాలకు ప్రాణప్రదమైన మంచినిమ్మ చెట్లు నేలకూలాయి, పూత పిందె కాయ పూర్తిగా రాలిపొయ్యాయి, మామిడి, సపోట స్థితీ అంతే, టెంకాయచెట్లది మరీ ఘోరం,మొముతోటిమెలితిరిగిపొయ్యాయి, ఉన్నకాయలు నాశనంకావడమేకాదు, ఇంక మూడు నాలుగేళ్లవరకు కాపువస్తుందనేఆశ లేదు, పశువులు విస్తారంగా ప్రాణాలు కోల్పోయాయి; కొట్టాలు పడిపొయ్యాయి. స్థూలంగా ఇదీ వ్యవసాయరంగంలో జరిగిన బీభత్సం. ఒక్కమాటలో చెప్పాలంటే గ్రామీణ ఆర్థికవ్యవస్థ చావుదెబ్బతిన్నది.

నష్టపడిన రైతుల్లో పన్నుకారు లావు కారులనే తేదాలేదు. ఎవరి తాహతుకు తగినట్లు వారునష్టపోయారు. ఒక పెద్దరైతుకు టెంకాయలమీదనే ఏటా 70 వేల రూపాయల ఆదాయం వస్తుంది. తుఫానుతో ఈ సంవత్సరం ఆ ఆదాయంలో సగం పోయింది; 350 చెట్లు నడిమికి విరిగి పొయ్యాయి; నిల్చివుండేవి కోలుకొని కాపుకు రావడానికి మూడునాలుగేళ్లు పడుతుంది. అట్లనే అరటితోట వేసిన ఒక ధనికుడు రెండేళ్ళక్రితం లక్షరూపాయలు నష్టపోయాడు; ఇప్పుడు అంతకు రెట్టింపు గాలిపాలైంది. ఈ నష్టాన్ని వారు ఎట్లనో భరించగలరు, నిలబడగలరు! కాని సామాన్య రైతు ఏమికావాలి? తమలపాకులు, అరటితోటలు లీజుకుతీసుకుంటారు; వాటి పెట్టుబడే వేలలో వుంటుంది. లీజు

—కొరవ 7 వ పేజీలో

# తుఫాన్ బీభత్సంలో చిత్రవిచిత్రాలు

### అప్పుడు టౌన్‌హాలు- ఇప్పుడు టవర్‌క్లాక్!

1927 నాటి 'పెద్దగాలివాన'కు నెల్లూర్లో టౌనుహాలు పైకప్పు ఎగిరిపోయిందట అదొక గుర్తుగా ఇప్పటికీ చెప్తుంటారు. అప్పట్లో ఆ ఫోటో ఆంధ్రపత్రిక ఉగాది సంచికలోకూడా ప్రచురించారు.

ఇది ఆనాటి పెద్దగాలివానవింత అయితే ఈనాటి పెద్దగాలివాన విద్దూరం సి. ఎ. ఎం. హైస్కూలు టవర్‌క్లాక్ అంతులేకుండా పోవడం.ఏ యాభైయేళ్లక్రితమోనిర్మించిన దిది. తంభనుగా నడుస్తుండేది. మొన్నటి తుఫానుకు ఆ గడియారంలోని ముళ్లుగిళ్లు, డయల్ గియిల్ మొత్తం అడ్రసులేకుండా పోయి, కంతమాత్రం మిగిలింది—బోసిగా.

తనకు ఇంత అన్యాయం జరిగినా, ఆ గడియారం మాత్రం తన విద్యుక్త కర్తవ్యాన్ని యధావిధిగా నిర్వర్తిస్తూ, ఎక్కడో అశరీరవాణి పల్కినట్టు గంటలు కొడ్తుంది.

### గడ్డిపోచ అయినా...!

వెల్లువలో కొట్టుకపోయేవాడికి గడ్డిపోచ దొరికినా గట్టుచేరాలనుకొంటాడట. సామెతగా అనేమాట ఇది. అదే నిజమైంది దంపూరు కొత్తసంగంలో.

ఆ కొత్తసంగంలో దాదాపు 80 గుడిసెలున్నాయి. అందరూ యానాదులు, ఎరుకలవాళ్ళు. శనివారం తుఫాను రాటి 8 ఒక్కొక్కగుడిసె తెగిన గాలిపటంవలె ఎగిరిపోతుంటే ఆ నిరుపేద నిర్భాగ్యులు ప్రాణాలు అరచేతపట్టుకొని చెట్టుకొకరు పుట్టకొకరయ్యారు. ఆ గుడిసెల మధ్య ఒక గడ్డివామిఉంది. రాత్రి గాలివాన మరీ విజృంభించడంతో ఒక పదిహేనుమంది ఆ వామిలో సందుచేసుకొని దూరుకున్నారు. రాత్రంతా అందులోనేవుంది. ఉదయం తుఫాను తగ్గుముఖం పట్టినాక క్షేమంగా బయటపడ్డారు.

వాళ్ళ సమయస్ఫూర్తికి ఆశ్చర్యపోయిన ఈ విలేఖరి 'వామిలో రాత్రంతా ఎట్లా వుండగల్గారు'ని అడిగితే, వాళ్ళు

—కొరవ 7 వ పేజీలో



తుఫానులో తునాతునకలైపోయిన ఒక అరటితోట

# వ్యవసాయశాఖనష్టం 15లక్షలు!

రైతులనేకాదు, రైతులకు సంబంధించిన వ్యవసాయశాఖనుకూడా తుఫాను ముంచింది! నెల్లూరు, అల్లూరు, కావలి, కోటపలి గూడూరు, బుగదేవిపేట డిపోలు, గోడవున్లలోని కొత్తమొలగొలుకు, 2508 విత్తనం; యూరియా,సల్ఫేట్, సి.ఎ.ఎన్; డై అమ్మోనియం పాస్ఫేటు ఎరువులు తడిసిమొలకెత్తి మైనంగాతయారయ్యాయి, ఇవన్నీ చెడిపొయ్యాయనుకుంటే, ఆనష్టం విలువ షుమారు 15 లక్షల రూపాయలు, అయితే ఈనష్టం ఆఖరుకు తెలియకుండా రైతుల నెత్తినే పడుతుందేమోలెండి!

నెల్లూరు టవున్‌లోని ఎనిమిది గోడవున్లలో 8672, 8674 విత్తనాలు 700 బస్తాలు! యూరియా 1400,సల్ఫేట్ 8300, సి ఎ ఎన్ షుమారు 300, డై అమ్మోనియం పాస్ఫేట్ 15 బస్తాలు తడిసిపొయ్యాయి.వీటివిలువ రు 7,67,000

కావలిలోని మూడుగోడవున్లలో 3080 బస్తాలయూరియా, 2280 బస్తాలసల్ఫేట్, 4000 బస్తాల సి. ఎ. ఎన్., మూడు పదిహేన్లు కాంప్లెక్సు 50 బస్తాలు తడిసిపోయాయి. వీటి విలువ రూ 6,54,800-

కోటపల్లిగూడూరు డిపోలో మూడు పదిహేన్లు 109 బస్తాలు; 8672 విత్తనం

—కొరవ 7వ పేజీలో


మోపెడ్స్ యుగంలో
సువేగా మోపెడ్
ముందడుగు



★ చిరకాల మన్నిక, ఎక్కువ మైలేజి
★ పెట్టుబడి తక్కువ, పొదుపు ఎక్కువ
★ రూపములో క్రొత్తదనము
★ వేగంలో చురుకుదనం
★ ప్రతివారికి అందుబాటు ధర

స్టాండర్డు : రూ. 2616-95
డీలక్సు : రూ. 3047-18

సునాయాస ప్రయాణానికి "సువేగా" డీలరును నేడే కలుసుకోండి.

—నెల్లూరుజిల్లాకు ఏకైక ఆథరైజ్డ్ డీలర్—

ఉషా స్కూటర్ స్పేర్స్
టౌన్‌హాలు ఎదుట (ఫోన్ 2214) నెల్లూరు



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు
విలాసము:
PIN



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ -రాయపేట, మద్రాసు-14-
ఏజంట్లు: శ్రీరామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ —సికిందరాబాద్

# ఏడాదిలో ఒక వరిపైరు-

## దాని అడుగు వేరుశనగ, పత్తి ఎడగారులో పెసర, మినుము, సజ్జ



ఎడగారు సీజన్‌లో నెల్లూరుజిల్లారైతులు కోస్తాప్రాంతంలో పిల్లరు పాయింట్ల క్రింద తక్కువ కాలంలో పండే వరి రకాలు వేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రింద ఈ మొత్తం విస్తీర్ణంలో దొంగనెంబరు (కో 29) సాగు చేసేవారు. వ్యవసాయశాఖ కొత్తగా ప్రవేశ పెట్టిన ఐ. ఇ. టి. 2508, దొంగనంబరు కంటే 10 రోజుల ముందుగా కోతకు రావడంవల్ల, ఇది దొంగనంబరు స్థానాన్ని పూర్తిగా ఆక్రమించింది. అంతేకాదు, మంచి ప్రచారంలోకూడా వచ్చింది. ఎడగారులో వరిపంట వేయాలంటే దీనికంటే మంచిరకం మరొకటిలేదు.

నీటివసరులున్న తోటభూములు, తేలిక రకం నేలలో సంకర సజ్జ, బి.జే. 104, బి. కె. 560 రకాలు వేయవచ్చు. వీటిని 1978_79 సంవత్సరంలో వ్యవసాయ శాఖ మినీకిట్ ప్రదర్శనలద్వారా ప్రవేశ పెట్టింది. తర్వాత ఇవి మంచి వ్యాప్తిలోకి వచ్చాయి. ఇంతకు ముందు నెల్లూరుజిల్లా రైతులు సంకరసజ్జను ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేసేవారు. అప్పుడు సజ్జలో వెర్రి తెగులు ఎక్కువగా వచ్చినందువల్ల, తర్వాత సజ్జ వేయడానికి రైతులు అంత ఉత్సాహం చూపలేదు, వెనుకంజ వేశారు కూడా. అయితే ఈ రెండురకాలలో వెర్రి తెగులు రాకుండా అరికట్టే నిరోధకశక్తి వుంది. అంతేకాదు, ఇవి అధికదిగుబడి రకాలు.

బి. జె. 104 రకం, జె. 104, 5141. ఏ రకాలను సంక్రమం చేయగా వచ్చిన రకం. ఆల్ ఇండియా మిల్లెట్ ఇంప్రూవ్ మెంట్ ప్రాజక్టువారు దీనిని బాగా అభివృద్ధి చేశారు. గింజ, కాలపరిమాణం మొదలైన విషయాల్లో ఇది పాత సంకర సజ్జ 3వ రకాన్ని పోలి వుంటుంది. బి. కె. 560 రకాన్ని పోలి 5141_ఎ, కె. 560-230 రకాలతో సంకరంచేసి తయారు చేశారు. ఇది సజ్జ 4వ రకాన్ని పోలి వుంటుంది. రెండింటిలోనూ వెర్రితెగులు రాదు.

ఈ రకాల నుంచి మంచి దిగుబడి సాధించవచ్చు. 1978_79 సంవత్సరం మినీకిట్ ప్రదర్శనలలో వీటిని నీటివసరులు లభ్యమయ్యేచోట్ల వేస్తే, ఎకరాకి 1280 నుంచి 1500 కిలోల దిగుబడి వచ్చింది.

నల్లనేలలో ఎడగారుకు వరి, సజ్జల కంటే పెసర, మినుము పైర్లు అనుకూలం. ఇప్పుడు వీటికి ధరకూడా బాగానేవుంది. వీటి సాగుకు ఇతర పైర్లమాదిరి అంతగా ఖర్చు చేయనవసరంలేదు. వీటిసాగు వివరాలు వినండి.

### పెసర

పెసరలో రెండు రకాలున్నాయి. వీటిలో పి. ఎస్, 75 రకం 60 నుంచి 65 రోజులలోపల కోతకు వస్తుంది. ప్రతి కాయకు 9 నుంచి 12 గింజలు వుంటాయి. చెట్టు నిటారుగా పెరగడంవల్ల కొమ్మలు కూడా ఎక్కువగావుంటాయి. ఎకరాకి 450 నుంచి 500 కిలోలవరకు దిగుబడి వస్తుంది. ఖరీఫ్ రబీకాలాలలో ఈరకం ఎక్కువగా వేయవచ్చు.

పూసా బైశాఖి రకం రెండవది. ఇది 60 నుంచి 65 రోజుల లోపల కోతకు

శ్రీ కె. విశ్వనాథమూర్తి
(వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు)

వస్తుంది. చెట్టు గుబురుగా పెరుగుతుంది. అంత ఎక్కువ ఎత్తుకుపోదు. వేసవికాలం అదునులో ఈరకం సాగుచేయవచ్చు. దిగుబడి ఎకరాకి 400 నుంచి 450 కిలోల వరకు వుంటుంది.

### మినుములు

మినుములలో టి. 9 రకం 70 నుంచి 75 రోజుల లోపల కోతకు వస్తుంది. పొట్టిరకం విత్తనం 30 నుంచి 35 రోజుల లోపలే పూతకు వస్తుంది. పైరు నిటారుగా ఎదుగుతుంది. కాయలో 6, 7 గింజలుంటాయి. తక్కువ కాలంలో కోతకు వస్తుంది కాబట్టి మిశ్రమ పైరుగా కూడా వేసుకోవచ్చు. ఎకరాకి 400 నుంచి 450 కిలోల దిగుబడి వస్తుంది. ఎకరాకి 4 కిలోల విత్తనాలు కావాలి.

### సస్యరక్షణ

పెసర, మినుము విత్తనంనాటిన 10, 15 రోజులకు, తిరిగి పూతకువచ్చేముందు రెండుసార్లు ఎకరాకి ఒక కిలో ఎండోసల్ఫాన్ 400 నుంచి 450 మిల్లీ లీటర్ల మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. దీనివల్ల ఆకుతినే లద్దె పురుగులు, రసాన్నిపీల్చే పురుగులు, కాయ తొలిచే పురుగులబారినుంచి పైరు పాడు కాకుండా కాపాడుకోవచ్చు.

విత్తనాలను చల్లడానికిముందు "రైజోబియం బాక్టీరియల్ కల్చరుతో" కలిపి శుద్ధిచేయాలి. దీనివల్ల అధిక దిగుబడి వస్తుంది. భూమిని ఒకటికి రెండుసార్లు దొగాదున్ని ఎకరాకి 10 బండ్ల పశువుల ఎరువుతోపాటు, 4 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరం ఇచ్చే ఎరువులు దుక్కిలో వేయాలి.

ఈ విత్తనాలు వ్యవసాయశాఖ సరఫరా చేస్తుంది. పెసర, మినుములమీద ఎకరాకి ఎటులేదన్నా వెయ్యిరూపాయల ఆదాయం వస్తుంది. పెసర ఇప్పుడు తూము 180 రూపాయల దాకా అమ్ముతుంది. అంటే ఇంచుమించు ఎకరాకి 1600 నుంచి 1800 వరకు ఆదాయం వస్తుంది. ఖర్చులు 500 అవుతాయనుకున్నా, అధమపక్షం 1200 రూపాయలు మిగులుతాయి. మినుములుకూడా అంతే.

### నువ్వు

తొలకరిలో మంచి వర్షాలుపడితే నువ్వు పంటకూడా వేసుకోవచ్చు. దీనికి వరి, సజ్జ మొదలైనవాటికి అవసరమైనంత సేద్యం చేయాల్సిన పని వుండదు. నువ్వులో ప్రస్తుతం టి. ఎం. వి. 1, టి.ఎం.వి. 3, రకాలు ఎక్కువగా వేస్తున్నారు. నీటివసతులు బాగావుంటే గౌరి రకం వేసుకోవచ్చు. నువ్వు 85 నుంచి 90 రోజుల లోపల కోతకు వస్తుంది. ఈరకాల గింజలు ఎరుపు, బ్రౌను రంగులలో వుంటాయి. ఎకరాకి 240 కిలోల దిగుబడి వస్తుంది. తెలుపు గింజ రకాలు 85, 87 రోజులలో కోతకు వస్తుంది, ఈ పంట అన్ని సీజనులలో వేయవచ్చు. ఎకరాకి 5 నుంచి 8 కిలోల విత్తనాలు అవసరం అవుతాయి. ఈ పంటకు పెద్ద చీడ పీడలు రావు. లద్దె పురుగులు మాత్రం కన్పిస్తాయి. ఎండోసల్ఫాను 450 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారిచేసి నివారించవచ్చు.

ఏడాదికి ఒకసారు వరి పెద్ద పంటగా

—కొరవ 8 వ పేజీలో




# ఊటుకూరులో పదిహేను శవాలు ఇసుకలో కూరుకొనిపోయి వున్నాయి!

తుఫాన్ చావుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతూంది. అధికారులేమో కల్లి మానుకొని 81 అను కొంటూ కూచు న్నట్టున్నారు కానీ, మాకు ఇప్పటి దాకా అందిన సమాచారాన్ని బట్టి ఆ సంఖ్య 93.

ఊటుకూరు పొలిమేరల్లో ఆదివారం 15 శవాలు తేలాయి. కావలి తాలూకా చెన్నాయపాళెం వగైరా ప్రాంతాలనుంచి నాలుగు నెలల క్రితం చేపల వేటగ్గాను కొందరు జెస్తలు ఊటుకూరు వచ్చారట. వాళ్లు సముద్రతీరాన్నే గుడిసెలు వేసుకొని వుంటున్నారట. తుఫాను హెచ్చరికతో కాలోలు చాలామంది వెళ్లిపోయారటకానీ— పదిహేను మంది మాత్రం సముద్రపు ఒడ్డునన్నే ఉండినారట.

శుక్రవారం రాత్రి తుఫాను జోరు కావడంతో ఆ పదిహేను మంది ఊటుకూరు చేరడానికి ప్రయత్నించారట. కానీ పాపం, సజీవంగా చేరలేక పోయారు. వాళ్ళశవాలు ఆనాటి నుంచి ఈరోజు దాకా అక్కడనే పడివున్నాయి. ఈరోజు పోలీసువారువెళ్లి శవాలను తరలించారు.

ఆ పదిహేను మందిలో 10 మంది మగవాళ్లు, ఐదుగురు ఆడవాళ్లు: చెన్నాయపాళెంకు చెందినవారు 13 మంది, మిగతా ఇద్దరిదీ జువ్వలదిన్నెట. వాళ్లలో ఒక 60 ఏళ్ల వృద్ధురాలూ ఉన్నారు. ★

## చావులు
(3 వ పేజీ తరువాయి)

వస్తుంటే తల బయటపెట్టి చూస్తుండేదట. వ్యాపారందం పైనుండే సన్ షేడ్ విరిగిపడి అక్కడికక్కడే చనిపోయింది.

కృష్ణాపట్నంలో 16 చావులున్నాయి. కొండూరు పిచ్చయ్య, కామంచి పోలయ్య, కామంచి రాజయ్య వగైరా ఐదుమంది జెస్తలు బుధవారం చేపలవేటకని సముద్రానికి పోయారట. అంతే,మళ్ళీతిరిగిరాలేదు. ఎరికల కులానికి చెందిన ఒకజంట శుక్రవారం రాత్రి తుఫాన్ని లెక్కచేయకుండా కండ్లేరునది దాటబోయారట. గాలికి అలిపిగాక ఒడ్డున్నే సేలకరుచుకొని పడుకున్నారట. అక్కే నిగుడుకుపోయారు. కృష్ణాపట్నం లాకుల దగ్గరకి రెండు శవాలు కొట్టుకొని వచ్చాయి. వారెవరో ఎక్కడివారో తెలీదు. తొమ్మిదిమంది జెస్తలు 9 తేది చేపల వేటకని వెళ్ళారట. వారుగాని, వారి నాటుపడవలుగాని మళ్లీ తిరిగి రాలేదు.

ముత్తుకూరుకు చెందిన ముగ్గురు, పిడూరుపాళెం వాసి ఒకరు గుమ్మళ్ళదిబ్బనుంచి నాటుపడవలో సముద్రంమీదకి పోయారట. అదేపోక! మళ్ళీ రాకేలేదు. వారు మోపూరులో కల్లూరు చంద్రయ్య (60) అనే గిరిజనుడు గుడిసె కూలి దాని క్రిందపడి సమాధి అయిపోయాడు. అల్లూరులో ఎల్లంపల్లి చిన్నస్వామి (60) అనే గిరిజనుడు అట్నే చచ్చాడు. ఇసకపల్లి, శంభునిపాళెంలో పుచ్చలపల్లి జయమ్మ (25) అనే గర్భిణీ స్త్రీ తుపానుకు ఆహుతయింది. ఇసుకపల్లి పట్టపుపాళెంలో కొండూరు గోవిందయ్య (10), కొండూరు కామయ్య (70) అనే ఇద్దరు బకింగ్‌హాం కాలువలో మునిగిపోయారు. మళ్ళీ తేలలేదు.

మైపాడు చెరువుదగ్గర ఒక పదేళ్ల గిరిజన బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. లింగాల వెంకటేశ్వర్లు (60) అనే జెస్త వారు కూడా గాలివానకి పీల్లాడు. కావలి జి.వ. హైస్కూలులో ఒక 65 ఏళ్ల బిచ్చగాడు లోకం వదిలాడు. కావలి తాలూకా రుద్రకోటలో ఒక చావు వుంది. వివరాలు తెలీదు. చెన్నాయపాళెం మజరా చిన్న పట్టపుపాళెంలో 7 మంది, తాళ్లపాళెంలో ఇద్దరు, చెరువుసంఘంలో ఒకడు, తుపాన్ నగర్‌లో ఒక ముదుసలి చచ్చారు.

గూడూరు తాలూకాలో కూడా చావులు తక్కువేమీకాదు. గూడూరు హరిజన పాళెంలో కస్తూరి పెంచలయ్య (60)అనే హరిజనుడు విద్యుద్ఘాతం తగిలి నిగుడుకపోయాడు. ఏరూరులో చెట్టుకొమ్మ ఒకటి విరిగిపడి వెంకటసుబ్బమ్మ (50) అనే గిరిజన స్త్రీని నుగ్గునుగ్గు చేసింది. ఉడతావారి పాళెం మజరా వడ్డికండ్రిగలో ఇన్నమాల పోలమ్మ (55) అనే హరిజన స్త్రీ కూలిన పూరిపాక క్రింద సజీవ సమాధి అయింది. అదే ఊళ్లో 20 రోజుల పసికందు కన్నుమూసింది. కండ్లేరు నదికి దగ్గర కోటయ్య అనే 60 ఏళ్ల ముదుసలి బకింగ్‌హాం కాలవలో కొట్టుకపోయాడు. వాకాడులో ఒకచావు తెలిసింది. బాలిరెడ్డి పాళెంలో వేగూరుకృష్ణారెడ్డిచెట్టుక్రిందపడి చచ్చిపోయాడట. అయ్యపురెడ్డిపాళెంలో ఆరేళ్ల పాపతోపాటు మరొక స్త్రీ లోకం వదిలింది. కొత్తపట్నం నుంచి 8 తేది 5 గురు జెస్తలు సముద్రంమీదికి పోయారట. వారిజాడ ఇంతదాక తెలీదు.

కోవూరు తాలూకా గిద్దారెడ్డిపాళెం, దామరమడుగు, సిద్ధిపురంలలో ఒక్కొకరు తుఫానుకు బలయ్యారు. నెల్లూరు తాలూకా పల్లూరులో ఒక కుష్ఠురోగి చచ్చాడు.

నాయుడుపేట దగ్గర నెమళ్లపూడిలో ఇద్దరు చచ్చారు.

ఆత్మకూరు తాలూకాలో ఒక చావు వుందని కలెక్టరుగారు తెలియజేశారు. వివరాలు అందలేదు. ఇప్పటివరకు, మేము సేకరించగలిగిన చావు వార్తలివి. ★



తుప్పకూలిపోయిన ఒక కోళ్ళ పెంపక కేంద్రం


## ప్రగాఢ సానుభూతి

మన నెల్లూరు- ప్రకాశం జిల్లాలలో తుఫాను బీభత్సమునకు గురియైన సోదర ఫిలిం ఎగ్జిబిటర్సుకు మరియు సర్వజనావళికి నా ప్రగాఢ సానుభూతి తెల్పుచున్నాను.

టి. వి. క్రిష్ణయ్య
శ్రీధర్ ఎంటర్‌ప్రైజెస్
(ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్)
సంతపేట - నెల్లూరు.


## వివాహ మహోత్సవం



అరవపాళెం సర్పంచ్, జిల్లా ప్రముఖులు శ్రీ నల్లారెడ్డి దశరథరామిరెడ్డిగారు తన ప్రథమ కుమార్తె సౌ॥ సౌజన్యను గునుపాటిపాళెం, రైతుప్రముఖులు శ్రీ మారంరెడ్డి బాలకృష్ణారెడ్డిగారి ప్రథమ కుమారుడు చి॥ శ్రీనివాసులురెడ్డి B. Sc., M. A., (Lit) కి యిచ్చి యీ నెల 11 వ తేదీన నెల్లూరు శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో వివాహము వైభవోపేతంగా జరిపించారు.

జిల్లాలోని శాసనసభ్యులు, మద్రాసు, ఆంధ్ర పార్లమెంటు సభ్యులు, మాజీ సమితి అధ్యక్షులు, బంధుమిత్రులు, రాష్ట్రం నలుమూలలనుండి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

## నెల్లూరు జిల్లా విశేషాలు

విశ్వకర్మకుడు

### ఇందిరాగాంధీ

తుపాను బాధిత ప్రాంతాన్ని స్వయంగా చూడటానికి శ్రీమతి ఇందిరాగాంధీ 22వ తేదీ నెల్లూరు వస్తున్నారు. ఏయే చోట్ల సందర్శించేది ఇంకా తెలియలేదు.

### ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రెవిన్యూ మంత్రి జనార్దనరెడ్డిగారితో కలిసి 19 తేదీ ఉదయం మద్రాసునుంచి హెలికాప్టర్లో బయలుదేరి సూళ్ళూరుపేట, గూడూరు చూచుకొని చెన్నూరు వెళ్తారు. ఉ. 10-30 గంటలకు నెల్లూరు వస్తారు. కృష్ణాపట్నం, నాగరాజులోవ, పెదమునిరెడ్డిపాళెం, కుడిరిపాళెం, రాముడుపాళెం, గంగపట్నం, పల్లిపాళెం, మైపాడు పర్యటించి సా. 5.00 గంటలకు రామతీర్థం, అల్లూరు తదితర గ్రామాలకు వెళ్తారు. 7 గంటలకు అధికారులు, అనధికారులతో సమావేశం జరిపి కార్యక్రమాలు సమీక్షిస్తారు. రాత్రి మకాం.

20 తేది ఉదయం హెలికాప్టరులో బయలుదేరి 7.30 గంటలకు కావలి చేరతారు. 9 గంటలకు చినకిదోర్ యనదిపాళెంమీది, ఒంగోలు వెళతారు.

వారంరోజుల్లో ముఖ్యమంత్రి రెండవసారి వస్తున్నారంటే తుపాను బాధితుల

• — కొరవ 8 వ పేజీలో

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను జిల్లా అధికారులు నెరవేర్చాలి!

కొత్త కెరిపి జన్నగానే, మున్నయ్యారు గంటల 'గృహనిర్మాణం' నుంచి బయట పడి బనంలో కి వచ్చేసరికి, 'ఇదుగో, ముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రి హెలికాప్టర్‌లో వస్తున్నా'రన్నారు. 18 తేది ఉదయం 10కే వస్తారన్నారుకానీ, హైదరాబాదులో ప్రత్యేక విమానం ఆలస్యమైనట్లుంది. మధ్యాహ్నం 2 గంటలప్పుడు విమానంలో ఒకసారి జిల్లానుచుట్టివెళ్ళారు. మళ్ళీ 5 గంటలకు తిరుపతినుంచి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు, రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, సి.పి.యం.ఆర్. ఐ.ఎ.ఎస్. అధికారులు శ్రీ సి. వి. రామన్, శ్రీ సి. కె. రావు, పెరిపెటిలా వారు, రేడియోవారు, దాదాపు పదిహేను మంది హైదరాబాదు పాత్రికేయులుదిగారు.

> జిల్లాలో ముఖ్యమంత్రి

మొదటి జి.వ. సమావేశం. క్లుప్తంగా జరిగింది. శాసన సభ్యులు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, శ్రీ సి. వి. శేషారెడ్డి మాత్రం మాట్లాడారు: ఇళ్లు పోయినవారికి శాశ్వతమైన గృహాలు నిర్మించియివ్వాలని సూచించారు. ముఖ్యమంత్రికూడా ముక్తసరిగానే మాట్లాడారు. ఎంతనష్టంజరిగింది. అంచనా వేయాలని; ఎంత సాయం అవసరమైతే అంత అందజేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగావుందని; సహాయం యుద్ధప్రాతిపదిక మీద అందజేస్తామని ధైర్యం చెప్పారు.

తర్వాత మళ్ళీ రాత్రి 8 గంటలకు మరొక సమావేశంలో ముఖ్యమంత్రి తుపానుబాధిత కుటుంబాలకు తలా 10 కేజీల బియ్యం యిస్తామన్నారు. గుడిసెలు పోయినవారికి రు 250 లు యిస్తామన్నారు. రామకృష్ణ మిషన్, కేర్ సంస్థ ప్రతినిధులు కూడా సమావేశానికి హాజరయ్యారు. రామకృష్ణ మిషన్‌వారు 50 గ్రామాలను దత్త

— కొరవ 8 వ పేజీలో



శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం - జన్నవాడ, నెల్లూరుజిల్లా

## బ్రహ్మోత్సవ ఆహ్వానము

తే 16-5-79 నుండి 26-5-79 ది వరకు అతివైభవోపేతముగా జరుపబడును.

— కార్యక్రమములు —

16-5-79 తేది బుధవారం రాత్రి అంకురారోహణ — స్పెసిఫిక్ ఎండోమెంట్ ఉభయకర్తః శ్రీ కొండా వెంకురెడ్డి గారు, దామరమడుగు

17-5-79 తేది గురువారం ఉదయం ధ్వజారోహణ — శ్రీ ఉక్కుం శేషయ్యగారు, పాటూరు

రాత్రి తిరుచాఉత్సవం — శ్రీ కొండా వెంకురెడ్డిగారు దామరమడుగు

18-5-79 తేది శుక్రవారం ఉదయం తిరుచాఉత్సవం — దేవస్థానం

రాత్రి శేషవాహనం — మేనకూరు ఆదిశేషారెడ్డిగారు B. A. B. L., గాంధీనగర్, నెల్లూరు

19-5-79 తేది శనివారం ఉదయం తిరుచాఉత్సవం — దేవస్థానం

రాత్రి పురుషామృగం — దేవస్థానం అర్చకస్వాములు, జన్నవాడ.

20-5-79 తేది ఆదివారం ఉదయం తిరుచాఉత్సవం — దేవస్థానం

రాత్రి సింహవాహనం — శ్రీ కంటికట్టు శంకరయ్య వగైరా శకావంతులు, జన్నవాడ

21-5-79 తేది సోమవారం ఉదయం తిరుచాఉత్సవం — దేవస్థానం

రాత్రి హంసవాహనం — శ్రీ రేబూరు మల్లారెడ్డి, శ్రీ రేబూరు చంద్రశేఖరరెడ్డి గారలు, రేబాల

22-5-79 తేది మంగళవారం ఉదయం తిరుచాఉత్సవం — దేవస్థానం

రాత్రి రావణాసేవ — శారదాదళంవారిచే బుర్రకథ

23-5-79 తేది బుధవారం ఉదయం గిన్నెభిక్ష — శ్రీ చిల్లకూరు మస్తానరెడ్డిగారు నిడిగుంటపాళెం.

రాత్రి వెండినందిసేవ — శ్రీనూతలపాటి రంగమ్మగారు

స్పెసిఫిక్ ఎండోమెంటునిధి నుండి దేవస్థానము షణ్ముఖ ట్రూపువారిచే కృష్ణార్జునయుద్ధం

24-5-79 తేది గురువారం ఉదయం రథోత్సవం — శ్రీ దొడ్ల వెంకటరమణారెడ్డి గారు, పెనుబల్లి. శ్రీ జక్కా వెంకటసుబ్బారెడ్డి, శ్రీ జక్కా వెంకటరామిరెడ్డిగార్లు కాళయకాగొల్లు

రాత్రి గజ, సింహ వాహనములు — శ్రీ దొడ్ల వెంకటరమణారెడ్డి గారు, పెనుబల్లి

మద్దాలి రామారావు బ్రూపువారే "భూకైలాస్"

25-5-79 తేది శుక్రవారం ఉదయం కళ్యాణం

సాయంత్రం తెప్పఉత్సవం — శ్రీ పచ్చిపాల రామచంద్రా గారు, కోవూరు

అశ్వవాహనం, ఆలకతోప

రాత్రి ధ్వజారోహణ

బి. యస్. ట్రూపువారిచే 'మహిషాసురమర్దన'

26-5-79 తేది శనివారం సాయంత్రం వనవిహారోత్సవం — శ్రీ చిక్కుడు వెంకటకృష్ణానందబాబు, అర్చకులు, జన్నవాడ.

రాత్రి ఏకాంతసేవ — లేట్ శ్రీ దుద్దుకూరు పురుషోత్తం గారి ట్రస్టుడీడుప్రకారం శ్రీ పలగాని సుబ్బారెడ్డి, శ్రీ కొండా వెంకురెడ్డిగార్లు, దామరమడుగు శ్రీ మేనకూరు దశరథరామిరెడ్డి గారు, బుచ్చిరెడ్డిపాళెం

— ఇట్లు —

కార్యనిర్వహణాధికారి.

ధర్మకర్తల మండలి: సర్వశ్రీ సామంతుల సుబ్బారెడ్డి ఛైర్మెన్, కంటికట్టు వెంకటరత్నం, డా. పి. సీతారామారావు, శ్రీమతి గుండ్రా రాజమ్మ, ఉగా దయాకరరెడ్డి, టి. యానాదయ్య, మాదాల జానకిరాం, సిలపరెడ్డి నారాయణరెడ్డి, కె. వెంకటరమణారెడ్డి—ట్రస్టీలు.

గమనిక:— 9 బ్రహ్మోత్సవములందు A. P. S. R. T. C. వారిచే ప్రత్యేక బస్సులు యాత్రికుల సౌకర్యార్థము నడుపబడును.

అల్విన్ రెఫ్రిజిరేటర్లు
**ALLWYN**
India's only
refrigerator with
ROLL BOND
Freezer.



Available in 7 sizes
ALLWYN
India's largest-selling refrigerator

SALES & SERVICE
బాబు
ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్ : 1212


ఒంగోలు డి. ము. కోర్టులో
ఓ. ఎస్. 249/81 ఇ. పి. 287/70
పోతినేని మహాలక్షమ్మ —వాది డి. హో. 9. వల్లిశెట్టి వెంకటలక్షమ్మ వగయిరా —ప్రతివాదులు జె. డి. లు

ప్రకాశం డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్, సంత నూతలపాడు సబ్ రి: యెండ్లూరు గ్రామం లోని వేలం కావలసిన 9-10 ప్రతివాదుల వాలూకు స్థిరాస్తి వివరం-

5) యెండ్లూరు గ్రామం వట్టా నెం 39, సర్వేనెం 418, య 7-49 టలో [తూ] రోడ్డు [ద] గోరంట్ల వెంకట్రామయ్య వగైరా [ప] కందుల సుబ్బయ్య వగైరా [వు] యీనందరులోని పోతినేని రాండొట్లు భూమి. యీ లోని య 1-60 ట్లు లేక 0.648 హెక్టారులు

వాకో క్రయం : రూ 3000-00
అమీనా కిమ్మత్తు : రూ 4000-00
వేలం వాయిదా : 13-6-79
వర్ దర్ హియరింగు : 19-6-79
—యడవల్లి వెంకటశేషయ్య
బి. హెచ్. ఆర్. అడ్వొకేటు


రాయవరపు శంకరయ్య
అండ్ సన్సు
క్లాత్ మర్చంట్స్ - ఫోన్ 138
ట్రంకురోడ్డు - నెల్లూరు
తే 15-5-79 దిన జరిగిన డ్రాలో
గెలుపొందినవారి వివరములు

21 వ గ్రూపు : 10 వ డ్రా, నెం 135
పేరు- శ్రీమతి ఎం. విజయలక్ష్మి, బృందావనం, నెల్లూరు

22 వ గ్రూపు : 7 వ డ్రా, నెంబరు 2,
పేరు- టి. ఎస్. సి. రంగనాథ్‌గారు, కేరాఫ్ కుట్టుస్వామి, రంగనాయకులపేట, నెల్లూరు

23 వ గ్రూపు : 5 వ డ్రా, నెంబరు 105
పేరు- డి. అనూరాధగారు, 19-69, బాలాజీనగర్, కృష్ణార్జున విలాస్, నెల్లూరు

పట్టుచీరల గ్రూపు 1 : 1వ డ్రా, నెం 40
పేరు- వల్లూరు రామకృష్ణయ్య, 20-277 శివాలయం ఎదురుగా, మూలపేట, నెల్లూరు

షరా:- 24 వ గ్రూపు ప్రారంభించి యున్నాము. వెంటనే సభ్యులుగా చేరండి

మెస్సర్స్ రాయవరపు శంకరయ్య అండ్ సన్సు, నెల్లూరు



ఇది అంతర్జాతీయ
బాలల సంవత్సరం. అంటే
కన్నబిడ్డల తల్లిదండ్రుల
సంవత్సరం.
మీ పిల్లలను భావిపౌరులుగా
తీర్చిదిద్దే తావు ఎక్కడుందో
వెతికి పట్టుకోవల్సిన బాధ్యత
పెద్దలైన మీది.

స్కూళ్లు పిల్లలకు జైళ్లు కాకూడదు;
ఆడిస్తూ పాడిస్తూ లాలిస్తూ
వారిలోని అనంతశక్తులను
పెంపొందించి, వారిని అన్నివిధాలా
అందంగా తీర్చిదిద్దే వుత్తమ
శిక్షణాలయాలు........

ఈ ఆదర్శమే మావూపిరి. రెండో
సంవత్సరంలో ప్రవేశిస్తూ
కొత్త సొంతభవనంలో అడుగిడుతున్న

మా విద్యానికేతన్

లక్ష్యం యిదే.
మీబిడ్డల చదువుసంధ్యల బాధ్యత
విద్యానికేతన్‌కు అప్పగించండి;
నిశ్చింతగా వుండండి........

ఈనెల 9తేదినుంచి అడ్మిషన్లు
జరుగుతున్నాయి, 6-6-1979 న
విద్యానికేతన్ తెరుస్తున్నాం.
మంచి టీచర్లు, మంచి
శిక్షణ యేర్పాట్లు_
మంచి హాస్టల్ వసతులు,
మీ బిడ్డలకోసం మేము
చేసిన చేస్తున్న సకల వసతులు
స్వయంగా వచ్చి చూడవచ్చు.

విద్యానికేతన్
(ఇంగ్లీష్ మీడియంస్కూలు)
ఎ. కె. నగర్ (పోస్టల్ కాలనీ)
నెల్లూరు_4.

కరస్పాండెంట్ :
కె. హరినారాయణ రెడ్డి


# తుఫాన్

★★ శివారెడ్డి ★★

ప్రకృతి ఆగ్రహిస్తె ప్రళయనృత్యంజేస్తె,
గజ్జగట్టి కుప్పిగంతులేస్తె,
కళ్ల యెర్రజేస్తె తల్లక్రిందైపోవ,
భూనభోంతరాలు ప్రాదిగావ!

ఊగెపర్వతాలు, వుప్పొంగె సాంద్రాలు
దద్దరిల్లిపోయె ధరణితలము
అకసమ్మునంటె ఆర్తనినాదాలు
కాకిఘోష మృత్యుగర్జనమ్ము.

ఎవ్వడేమనద్దొ, ఏమేమిజరగద్దొ,
పాపమేవిధంగ పరిణమినద్దొ
కానలేడునరుడు కాలప్రవాహాని
కడ్డుకట్టలేని అపలేడు.

ఉన్నవారనంచు వుప్పితబ్బిల్లొకు,
ఘనుడ నేనటంచు గర్వపడకు.
కొండ బెండవద్ది బెండు కొండైపోద్ది
కాలరాస్తె దేవ్డు కనికరిస్తె!

అలమటించినారు అరిపేదలయ్యయ్యొ,
కుమ్ములాడినారు కూటికొరకు,
కలిగినోరియింట తలదాచుకున్నారు
పగలు రెయ్యి పొకచె దిగులుకూడు!

దుక్కిటెద్దులన్ని కుక్కినక్కలపాలు
పాడిపసులు యేటిపాలు, భూమి
పాలు లేగదూడ్లు, పనికిరానేరాదు
లేచి తిరగలేదు లేగ్గపాడు!

గడ్డివాములన్ని గంగమ్మ దిగమ్రింగె,
మోసులెత్తె వడ్లరాసులన్ని,
తమలపాకుతోట్లు తల్లక్రిందైపోయె
అంకురీవు తిరిగి అరటితోట్లు.

చూపకమ్మ నీ ప్రతాపమ్ము మాపైన
కూలినాలిపైన, కోలుకోరు
రైతుకంటనీరు రానీకు నాతల్లి
ప్రకృతి కల్పవల్లి! రాకుమళ్లి!

## ముఖ్యమంత్రి

మందిమార్బలంతొ మావూరికొచ్చారు
ఆంధ్రముఖ్యమంత్రి ఆయన్నవెంట
మన రెవిన్యూశాఖమంత్రి నేదురుమల్లి
సాదికార్లు సందులేదు!

పీడదసాటద్ద బీభత్సమునుగూర్చి,
రైతుకష్టనిష్టురములగూర్చి
సంగ్రహముగ కొంత చవిజూచివెళ్లారు
తిండి బట్ట కరవు తీరెనద్ది!

ముఖ్యమంత్రియెవరుమూచ్చూలయీగ్రామ
మందు యింతవరకు అడుగుబెట్ట,
పర్వదినము మంత్రి పాదమ్ము మోపాదు
మాసొక్క లేగ్గపాడు మార్పు ఎంతొ!

ఏడదీసకొచ్చి ఏచేట కోట్లాది
ధనము కుమ్మరిసది, దమ్మిడేదు
అందరి బొక్కనంలొ, ఆమాటనేనంటె
కుర్రకారు చిర్రుబుర్రులాడు!

ముఖ్యమంత్రినేదొ ముసరివాడనుకున్న.
బక్కదునుగుక్రింద తెక్కగడ్డి
పుక్కపిడుగు, తుమ్మ మొక్కలవున్నాడు
నిక్కిచూడ ఎంతెపక్కనోడు! ★

## ఎడగారు

(4 వ పేజీ కొరవ)

తర్వాత వేరుసెనగ లేక పత్తి ప్రత్యామ్నాయ పంటలుగా వేసుకోవచ్చు. లేదా రెండుపంటలు పండించేచోట పెద వంటగా వరి వేసుకొని దాని తర్వాత మినుము, లేక వేరుసెనగ నువ్వులవంటి పంటలు వేసుకొనవచ్చు. ★

వేసుకొని మిగతాపంటలు పెసర, మినుము లేక నువ్వు ఎడగారులోను, రబీసీజనువరి

# పంచాంగం

### రోహిణికార్తె

మే 25 తేదిసాయంత్రం గం. 4-31 లకు రోహిణికార్తె ప్రవేశం, అల్పవృష్టి.

### ముహూర్తములు

మే 20, 23 తేదీలు ముహూర్తములు,

### గ్రహత్రయం

వృషభరాశిన రవి, చంద్ర, బుధ, మే 25, 26, 27 తేదీలలో సంయోగం.

### మే, తిథులు

19 శని అష్టమి సా. 5_01 గం.వ.
20 ఆది నవమి మ. 2_35 ,,
21 సోమ దశమి మ. 12_16 ,,
22 మంగళ ఏకాదశి ఉ. 10_07 ,,
23 బుధ ద్వాదశి ఉ. 8_13 ,,
24 గురు త్రయోదశి ఉ. 6_39 ,,
చతుర్దశి తె. 5_22 ,,
25 శుక్ర అమావాస్య తె. 4_30 ,,
—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి


మంచి సెంటర్లో
కొట్లు బాడుగకు ఇవ్వబడును.
C/o. మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 421-1558



**Personal & Postal Coaching**

SECOND BATCH STARTING
FROM
JUNE FIRST WEEK

| | |
|---|---|
| AMIE | Civil, Elec. Mech. |
| Grad ITE | (Electronics) |
| AM Ae SI | (Aeronautical) |
| AMII Chem. E | (Chemical) |
| AMIAE | (Automobile) |

LCE LME LEE
Draughtsman, Civil:
Fitter, Electrician etc.,

LCE Final Exam Coaching for Sept/Oct. 1979
JOIN IMMEDIATELY
PROSPECTUS : Rs. 2/-
SRI SARVODAYA COLLEGE OF TECHNOLOGY
BARRACKS :: NELLORE
Phones : 335, 738



నెల్లూరు పురప్రజలకు శుభవార్త!
ప్యాంట్సు, షర్ట్సు, మీకు మద్రాసులో కుట్టించి
48 గంటలలో ఎక్‌స్ట్రా ఛార్జీలు లేకుండా
డెలివరి యివ్వగలము.

—ఒకసారి విచ్చేయండి—

satguru Tailors and Textiles
TRUNK ROAD - NELLORE



FOR INTENSIVE COACHING INDIVIDUAL ATTENTION EXHAUSTIVE COURSE MATERIAL BACKED BY 9 YR. EXPERIENCE IN ENTRANCE EXAM. GUIDANCE For
**M.B.B.S., B.TECH.**
శ్రీవాణీ ట్యుటోరియల్
కాలేజి - నెల్లూరు (స్థా: 1950)
ప్రిన్సిపాల్ :: ( D.V. Rau, M.A., M.Sc. ) :: బాలాజీనగర్

# అమెరికాలో తెలుగుచిత్రం తీయబోతాడట శ్రీధర్!

భరణీచిత్రా ఎంటర్‌ప్రైజెస్ పతాకం క్రింద దర్శకుడు శ్రీధర్ అమెరికాలో ఒక చిత్రం తీస్తాడట. ఒకేసారి తమిళ, తెలుగు భాషలలో నిర్మిస్తాడట. తెలుగు చిత్రంలో కృష్ణ, శ్రీప్రియ వగైరాలు నటిస్తారట.

ఈ చిత్రాల షూటింగుకోసం మొత్తం యూనిట్ అంతా దాదాపు నెలరోజులకు పైగా అమెరికాలో మకాం చేయవలసి వుంటుంది. కాలిఫోర్నియా, లాస్‌ఏంజిల్స్ వంటి నగరాలలో మిసిసిపీనదీ తీరాలలో షూటింగు జరుగుతుందట.

ఇటువంటి భారీప్రయత్నాలు చూస్తుంటే ఆశ్చర్యం, ఆందోళన కలుగుతున్నాయి. తెలుగు పరిశ్రమ చాలచిన్నది. చిత్రాలకు మార్కెట్ కూడా చాలాకొంచెం. అటువంటప్పుడు లక్షలకు లక్షలు దుబారా చేసి చిత్రాలు నిర్మించడం ఎందుకో అర్థంకాదు. కథమీద, సినిమా కళమీద పరిశ్రమ చేయకుండా కేవలం అట్టహాసాలు ఆర్భాటాలతో ప్రేక్షకుల్ని మభ్యపెట్టగలమనే భ్రమ మన నిర్మాతలకి వదలినట్టులేదు. ఇటువంటి ఇంద్రజాల మహేంద్రజాలాలకు ప్రేక్షకులు లొంగిపోయి, పొంగిపోరా రనుకోవడం ఒట్టి పిచ్చిమాత్రమే. ఇటువంటి దూరాలోచనలు చేసి ఢుంగ్‌మని మునిగిపోయిన నిర్మాతలు, దర్శకులు కోకొల్లలు. ఆ మధ్య విజయ నిర్మల "మూడుపువ్వులు ఆరుకాయలు" చిత్రంలో ఐదుందీలు ఖర్చుపెట్టి ఒకేఒక దృశ్యం తీసింది. ఆ చిత్రమేమీ బాక్సాఫీసు ను బద్దలుకొట్టి విజయభేరి మ్రోగించలేదు. కదా! అలాగే ఇటీవల 'అందమైన అనుభవం' కోసం సింగపూర్‌కిపోయి షూటింగుజరిపి వచ్చారు. అయితే సింగపూర్‌లో షూటింగు జరిపినన్నిరోజులుకూడా ఆ చిత్రం సినిమా థియేటర్లలో వుండలేక పోవడం అందరికీ

## సినిమా

తెలుసుకదా! ఇన్ని అనుభవాలు కళ్ళఎదుట కన్పడుతున్నా, మన నిర్మాతలు ఇంకా విదేశాలకు ఎగబడడం ఏమి సబబో?

అమెరికాకిపోయి తెరకెక్కబోతున్న ఈ చిత్రకథ గొప్ప కళాఖండమేమీకాదు; "కలాకండం" కూడాకాదు. క్రైం, సస్పెన్స్ వగైరా వగైరా కారామసాలాలే దీనికి ప్రాణం. ఇంతోటి కథకు ఇంతపెద్ద భారతదేశం వదలి అమెరికాకు పరుగెత్తాలను కోవడం ఎందుకో అర్థం కావడంలేదు. "సమథింగ్ ఎడ్వెంచరస్ సెంటిమెంటల్ వెంచర్" సాధించడంకోసమట ఈ భారీ ప్రయత్నం. అమెరికాకిపోయి సినిమా తీయడం 'గొప్ప ఎడ్వెంచరస్ వెంచర్' అయినట్టుంది దర్శకుడిదృష్టిలో. దీన్ని ఎడ్వెంచర్ అని అతడనుకోవచ్చు. కానీ యిది డబ్బుతో పాచికలాట ఆడడమే. అమెరికాలో ఈ ఒక్కచిత్రంకోసం తగలబెట్టే డబ్బుతో కనీసం రెండు చిత్రాలు తీయవచ్చు. దర్శకుడు రాబిన్‌స్రాపోమాదిరి 'ఎడ్వెంచర్స్' చేయాలనుకొంటే, ఏదైనా ఒక ప్రయోగాత్మక చిత్రం తీయవచ్చు. అటువంటి ప్రయత్నాలవల్ల పుణ్యం పురుషార్థం వుంటుంది. స్వామికార్యం స్వకార్యం నెరవేరుతాయి. ఏమైనా ఒకతెలుగు చిత్రంకోసం విదేశాలలో విలాసంగా దుబారాచేయటం మనపరిశ్రమకు తగనిపని. తెలుగు నిర్మాతలు, దర్శకులు ఈ నిజం గ్రహించాలి.

### జాతర

'జాతర'ట. ఏంపేర్లు పెడ్తున్నారండీ! దాసరి నారాయణరావు శిష్యుడు ధవళ సత్యం ఈ చిత్రానికి దర్శకుడు. దర్శకత్వమేకాదు; కథ, స్క్రీన్‌ప్లే కూడా ఆయనే. శ్రీధర్, చిరంజీవి, పటాఫట్ జయలక్ష్మి, నాగభూషణం, లీలావతి వగైరాలు నటిస్తున్నారు. సంగీతం వెంకటేశన్. ఇటీవల ఒకపాట రికార్డ్ చేశారు. పతినేటి పల్లెలో చిత్రీకరణ యావత్తు జరుగుతుందట.

సినిమాలెట్లావున్నా పేర్లుమాత్రం బాగుంటున్నాయి ఇటీవల.

### నిమజ్జనం

బి. ఎస్. నారాయణ దర్శకత్వం వహించిన 'నిమజ్జనం' ఉత్తమ ప్రాంతీయ భాషా చిత్రంగా కేంద్రప్రభుత్వ బహుమతికి

—కొరవ 10 వ పేజీలో

కథ కలగాపులగంగావున్నా దృశ్యాలు కన్నులవిందుచేశాయి!

# కార్తీకదీపం

శ్రీధరరావు చీకుచింతలేని శ్రీమంతుడు. స్నేహితులతో ఢిల్లీకి విహారయాత్రకి పోయినప్పుడు అతడికి రాధ అనే భోగం పిల్ల పరిచయమవుతుంది. ఆమె వృత్తిలోకి దిగకముందే, తనవెంట తీసుకొని వచ్చేస్తాడు. ఇంటికిపోయిన తర్వాత పెళ్ళాడు తానని ప్రమాణంకూడా చేస్తాడు. అయితే దురదృష్టవశాత్తు రాధ తప్పిపోతుంది. శ్రీధరరావు ఇల్లువేరి, లక్ష్మిని వివాహమాడి వ్యాపారంలో మునిగిపోతాడు.

లక్ష్మి భర్తను శ్రీరామచంద్రుడిగా ఆరాధిస్తుంది. అంతేకాదు అతడు, అచ్చు రాముడిమాదిరే, ఏకపత్నీవ్రతుడుగా ఉండాలని కోరుకుంటుంది. పరాయి స్త్రీ నీడ తన భర్తమీద పడినా భరించలేని మనస్తత్వం ఆ ఇల్లాలిది. వారి కాపురం మూడుపువ్వులు ఆరు నవ్వులుగా వర్ధిల్లుతుండగా, హఠాత్తుగా రాధ వచ్చిపడుతుంది. శ్రీధరరావు ఆమెకు నిజం చెప్పలేక, తనకు అసలు పెళ్ళికానట్టు నటిస్తూ, వేరొక ఇంట్లో రాధను పెట్టి, రెండో కాపురం మొదలుపెడతాడు. ఆమెకొక మగబిడ్డకూడా పుడతాడు.

నిజం నిప్పులాంటిదంటారు. అదిఎంతో కాలం దాగదుకదా! కొన్నాళ్ళకి శ్రీధరరావు రెండుకాపురాల భాగోతం వెల్లడైపోతుంది. రాధ ఈనిజం భరించలేక చావును కోరుతుంది. తనబిడ్డ రాజును లక్ష్మికి అప్పగించి తెరనుండి నిష్క్రమిస్తుంది. లక్ష్మి రాజును సొంత కొడుకు మాదిరే పెంచుతుంది.

పిక్నిక్‌లు, పార్టీలతో పొద్దుగడపడం రాజావంతువాటు. ఈ విలాసాలలో అతడికి

**ప్రసాద్**

గీత పరిచయమౌతుంది. అది ప్రేమగా మారి, పెళ్ళిదాకా నడుస్తుంది. గీత తండ్రి ధనుంజయరావు. శ్రీధరరావు వ్యాపార భాగస్వామి. రాజా ఒకవ్యభిచారి కొడుకని అతను భ్రమపడి, గీతతో పెళ్ళికి ఒప్పుకోనంటాడు. శ్రీధరరావు నిజం చెప్పినతర్వాత దర్శకుడు రాజా, గీతలకు పెళ్ళిజరిపించి శుభం పలుకుతాడు. ఇదండీ కార్తీకదీపం కథ.

ఈకథ ఇట్లానే నడిపించివుంటే బాగుండేది. అయితే ముందు రాజా గీతల ప్రేమ పురాణంచూపించి, తర్వాత ఫ్లాష్‌బ్యాక్‌లో శ్రీధరరావు రాసలీలలు చెప్పించడంవల్ల ప్రేక్షకుడు ఏదిముందో, ఏదివెనకో అర్థంకాక తికమక పడిపోతాడు.

కథ కొత్తదికాదు, పాతదీ కాదు. అంతా కలగాపులగంగా వుంది. దాన్నిగురించి

—కొరవ 10 వ పేజీలో


# గ్రామాలకు మంచినీరు-

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు.

ప్రతి ఏడాది సగటున 3500 గొట్టపుబావుల త్రవ్వకం జరుగుచున్నది. అయితే 1978 సంవత్సరం వేసవికాలంలోనే 3930 బావులు త్రవ్వడం జరిగింది.

దానికితోడు నీటివిద్దడిగల ప్రాంతాలకు బృహత్తర పథకాన్ని తయారుచేశారు. నెదర్లాండు ప్రభుత్వ సహాయంతో త్వరలో ఫ్లోరైడ్‌కు గురైన గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరాచేసే పథకాన్ని అమలు జరుపుతారు.

డైరెక్టర్ జెనరల్,

సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

నెం. 49/78-79.

# భవన నిర్మాతలు ఎన్నుకునేది



# చార్మినార్

## ఆస్‌బెస్టాస్ సిమెంట్

## డోరియా రేకులు

- ○ మన్నికైనవి
- ○ వాతావరణంవలన చెక్కుచెదరనివి
- ○ అగ్నిని నిరోధించగలవి
- ○ అదా అయినవి

## హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

★ M/s టంగుటూరి గురవయ్య అండ్ కో: కావలి నెల్లూరుజిల్లా
★ M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో., గూడ్సుషెడ్డు ఎదురుగా గూడూరు- నెల్లూరుజిల్లా.
★ M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు. ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోను: 2
★ M/s లక్ష్మి ట్రేడింగ్ కో: సంతపేట, నెల్లూరు
★ M/s రహీం టింబర్ డిపో: రైల్వేగేటుదగ్గర, నాయుడుపేట, నెల్లూరుజిల్లా
★ M/s వాకిచర్ల వీరయ్య, సంతపేట, నెల్లూరు
★ M/s దేవిశెట్టి నమ్మాళ్వార్ చెట్టి కోవూరు, నెల్లూరుజిల్లా
★ M/s రావ్ అండ్ కుమార్ 9-238 ట్రంకురోడ్డు, నెల్లూరు
★ M/s సప్తగిరి ఏజన్సీస్ 608-16 శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు

